బలగం
BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | www.balagamtv.com | పేజీలు 4


## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గ్రూప్-1 నియామకాలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు తాత్కాలిక బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దని... ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు అని కోర్టు సూచించింది. ఇక గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని ఇప్పటి వరకు 20 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. తుది తీర్పు వెలువడే వరకు పోస్టింగ్స్ ఇవ్వొద్దని చెప్పింది. పిటీషనర్ల తరపు న్యాయవాది దాఖలు చేసిన అఫిడవిట్‌పై కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీ న్యాయవాదిని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది.

ఇదిలా ఉండగా కొన్ని కేంద్రాల్లోని అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చాయని, మరికొన్ని కేంద్రాల్లోని అభ్యర్థులకు కనీస మార్కులు కూడా రాలేదన్నారు. గ్రూప్-1 ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయనడం, కేవలం అభ్యర్థుల అపోహ మాత్రమేనని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు చూసి అలా భావిస్తున్నారని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది రాజశేఖర్ రెడ్డి కోర్టుకు తెలిపారు.

# తెలంగాణకు మరుబెనీ



- రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ప్రాజెక్టు
- టోక్యోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన మరుబెనీ ప్రతినిధులు
- ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చ

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలక పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకుంది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మరుబెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మరుబెనీ సంసిద్ధమైంది. టోక్యోలో మరుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి, ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు.

మరుబెనీ రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో దశలవారీగా ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఈ ఒప్పందానికి సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మరుబెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.జపాన్ మరియు ఇతర మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తారు. దీని ద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనా ఉంది.

మరుబెనీ ఇండస్ట్రియల్ పార్క్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి సారిస్తుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు నైపుణ్య ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో మరుబెనీకి స్వాగతం పలికారు. ఈ పార్క్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే తొలి ప్రాజెక్ట్ అవుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా తెలంగాణలో సుమారు 30,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడి, జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.

తెలంగాణలో వ్యాపారానికి అనుకూలమైన అవకాశాలున్నాయని, మరుబెనీకి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ భారతదేశంలోనే తొలి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని, మరుబెనీ పెట్టుబడులకు ముందుకొచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ స్నేహ బంధం దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను స్వస్థలంగా భావిస్తారని ముఖ్యమంత్రి గారు అభిప్రాయపడ్డారు.తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిని విస్తరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఎంచుకున్న వ్యూహాలు, వారి దార్శనికతను మరుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దయ్ సకాకురా గారు అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు తాము ఆసక్తిగా ఉన్నామని, అక్కడి అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని సకాకురా గారు పేర్కొన్నారు.

మరుబెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ వంటి రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50,000 మంది ఉద్యోగులను నియమించుకుంది.




జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం టోక్యో నగరంలో ప్రఖ్యాత మల్టీనేషన్ వ్యాపార దిగ్గజం సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సోనీ కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసింది.సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రదర్శించిన కంపెనీ ప్రతినిధులు, ఆయా ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రి గారికి వివరించారు.ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి గారి బృందం వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్ , గేమింగ్ రంగాలలో పెట్టుబడుల విస్తరణకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు-ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి గారు తమ భవిష్యత్తు విజన్‌ను వారితో పంచుకున్నారు.

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రఖ్యాత టోక్యో మెట్రో ను సందర్శించింది. తొమ్మిది లైన్లతో సమర్థవంతంగా నిర్వహించబడుతున్న టోక్యో మెట్రో అత్యాధునిక కార్యాచరణ సామర్థ్యం, అధునాతన సాంకేతికతల వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. స్థానిక ప్రయాణికులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ రెండవ దశ విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే క్రమంలో, ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అధ్యయనం చేసే క్రమంలో ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని బృందం టోక్యో మెట్రోను సందర్శించింది.





## 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

- పుప్పాలగూడ పరిసరాల్లోని ఏర్పాటు
- ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- అధికారులతో సమీక్ష

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్‌లోని పుప్పాలగూడ పరిసర ప్రాంతాల్లో 450 ఎకరాలలో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు ఐటీ హబ్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికా రులు, రెవెన్యూ శాఖ, స్పెషల్ పోలీసు సొసైటీలకు కేటాయించిన భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదివరకే వివిధ సంస్థలకు కేటాయించిన 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతానికి సమీపంలోనే టీజీఐఐసీకి చెందిన 250 ఎకరాల భూమి కూడా ఉందని, ఈ రెండు ప్రాంతాలను కలిపి మొత్తం 450 ఎకరాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్ ద్వారా దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ స్పష్టం చేసింది. పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## జైకాతో ప్రభుత్వం చర్చలు



- వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల సమీకరణ కోసం..
- జైకా యాజమాన్యంతో 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం సమావేశం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల సమీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఆర్థిక సహాయ సంస్థ జైకా(జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ)తో చర్చలు జరిపింది. జపాన్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం టోక్యోలోని జైకా ప్రధాన కార్యాలయంలో జైకా యాజమాన్యంతో సమావేశమైంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, జైకా సీనియర్ మేనేజర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండవ దశ, మూసీ నది పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని జైకాను కోరింది. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి గారు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మెట్రో రైలు రెండవ దశ ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తుది పరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రి గారు జైకా బృందానికి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం వ్యయంలో 48 శాతం, అంటే రూ. 11,693 కోట్లను రుణంగా అందించి సహకరించాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని హామీ ఇచ్చారు.మెట్రో రైలు ప్రాజెక్టుతో పాటు మూసీ నది పునరుజ్జీవనం, కొత్త రేడియల్ రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి గారు జైకా యాజమాన్యాన్ని కోరారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాల స్థాయికి అభివృద్ధి చేయాలనే తన దీర్ఘకాలిక లక్ష్యాన్ని వారితో పంచుకున్నారు.ఈ సందర్భంగా జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా మాట్లాడుతూ, తెలంగాణతో జైకాకు సుదీర్ఘమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. మెట్రో రైలు విస్తరణతో పాటు ఇతర అర్హమైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలని సూచించారు.

## రాహుల్ గాంధీ ఓ ఫైటర్




- గాంధీ కుటుంబం ఎప్పుడూ కేసులకు భయపడలేదు
- రాహుల్ గాంధీ ప్రజాదరణను తట్టుకోలేక మోడీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలు వెనకేసింది.
- కుల గణనతో మోదీకి రాజకీయ మరణశాసనం రాసిన రాహుల్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాహుల్ గాంధీ ఓ ఫైటర్ అని..గా ం ధీ. కుటుంబం ఎప్పుడూ కేసులకు భయపడలేదని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలనే రాహుల్‌గాంధీ ఆలోచన ప్రధాని మోడీకి రాజకీయ మరణ శాసనం కాబోతు న్నదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలనను అంతం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్‌ను చూసి మోడీ ఓర్వలేక ఆయనపై అక్రమ కేసులకు తెరలేపారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను చార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈడీ కార్యాలయం గురువారం ధర్నా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియజేయాలనే లక్ష్యంతోనే నిరసన వ్యక్తం చేశామన్నారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష సాధింపు చర్యలేనని విమర్శించారు. ఆ పత్రికకు సంబంధించి వారు ఎలాంటి లావాదేవీలు చేయలేదని స్పష్టం చేశారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్‌నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటుంబం ఏనాడూ ఇలాంటి కేసులకు భయపడలేదని స్పష్టం చేశారు. బీజేపీకి చెందిన నాయకుల్లో ఎవరైనా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. మోడీకి కనువిప్పు కలిగేలా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని అన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఓడిపోతోందనే భయంతోనే రాహుల్, సోనియా గాంధీపై అక్రమ కేసులు బనాయించారన్నారు.

### వక్ఫ్ కౌన్సిల్‌లో
## ముస్లిమేతరులను నియమించొద్దు

- కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



వక్ఫ్ సవరణ చట్టంపై అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయొద్దని, అలాగే సెంట్రల్ వక్ఫ్ బోర్డు, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని పేర్కొంది. వక్ఫ్ చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం రోజులు గడువు కోరగా సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పి.వి సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కేసు విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది.

వక్ఫ్ సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది.బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని దస్త్రాలు దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం, ఈ సమయంలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో నియామకాలు జరపరాదని తెలిపింది. వక్ఫ్ ఆస్తులుగా కోర్టులు ప్రకటించిన వాటిని డి-నోటిఫై చేయరాదని కూడా స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తరపున విచారణకు

మిగితా 2వ పేజీలో

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



ప్రభుత్వానికి, రైతులకు మధ్య జవాబుదారీతనాన్ని పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం భూ భారతిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో గురువారం స్థానిక రైతు వేదికలో ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి మంత్రి హాజరై మాట్లాడారు. భూభారతి-2025 చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు

## ప్రభుత్వాన్ని కూలగొట్టం.. ప్రజలే కూలుస్తారు

- సుప్రీం వ్యాఖ్యలతో వేరే సీఎం అయితే రాజీనామా చేసేవారు
- ఆర్థిక మోసం జరిగినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం తమకు లేదనీ, ప్రజలే దాన్ని పడగొడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములకు సంబంధించి సుప్రీం వ్యాఖ్యల నేపథ్యంలో ఇంకెవరైనా సీఎం ఉంటే రాజీనామా చేసేవారనీ, రేవంత్ రెడ్డి కాబట్టే కుర్చీని పట్టుకుని వేలాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక మోసం జరిగిందని తెలిసిన తర్వాత కూడా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ అరాచకాలు చేస్తున్నా రేవంత్ సర్కార్‌ను కాపాడేందుకు ప్రధాని నరేంద్రమోడీ ఆరాటపడుతున్నారని ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు అన్నారు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉందని చెప్పారు. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరని అన్నారు. కంచ గచ్చిబౌలి అడవిలో ఉన్న పక్షులు, జంతువుల విషయంలో ఏఐ జనరేటెడ్ వీడియోలని ప్రభుత్వం వాదన చేసింది. కానీ నిన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి అవి ఏఐ వీడియోలు కాదు జంతువుల ఆర్తనాదాలను తాము విన్నామని స్పష్టం చేశారన్నారు. కంచ గచ్చిబౌలిపై రీట్వీట్లు చేసినా కూడా రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టింది. కుక్కల దాడిలో జింకలు చచ్చిపోయిన విజువల్స్ చూసి కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అక్కడ వన్యప్రాణులు లేవు గుంటనక్కలు మాత్రమే ఉన్నాయని చెప్పడం వాళ్ళ మూర్ఖత్వానికి నిదర్శనం. మూటల వేట కోసం రేవంత్ రెడ్డి చేస్తున్న అక్రమాలతో అధికారులు బలి పశువులు అవుతున్నారు. అని అన్నారు.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

**జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులకు ఆదేశం**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లు మృతుల కుటుంబాలను పరామర్శించారు.



# ఫోషణ పక్షం వారోత్సవాలు

**బలగం టీవీ, బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కేంద్రంలో ఐ.సి.డి.ఎస్ అద్వర్యంలో ఫోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు. వేములవాడ సి.డిస్.పి.ఒ సౌందర్య మాట్లాడుతు: ప్రతి గర్బిణి గర్భం దాల్చిన మొదటి నెల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక ప్రముఖతతో పాటు మంచి పౌష్టికాహారం తల్లులకు పోషక ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించారు. ఆరోగ్య సూపర్ వైజర్ హేమలత గర్భిని శుక ప్రసవాల గురించి వివరించారు అనంతరం 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమములు, శ్రీమంతలు చేసారు. ఈ కార్యక్రమములో సుపర్ వైసర్ శంకరమ్మ, నిర్మల, బి.సి రాజ్‌కుమార్, ఏ.ఎన్.ఎం ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో 2 రోజుల క్రితం మరణించిన పెద్ద లింగాపూర్ గ్రామ తొలి సర్పంచ్, మాజీ సెస్ డైరెక్టర్ కేతిరెడ్డి రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కంకణాల శ్రీనివాస్ రెడ్డి,కంది భాస్కర్ రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి,వరుస కృష్ణ హరి, ఇల్లంతకుంట గ్రామ శాఖ రెడ్డి అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం మాజీ ఉపాధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి, పెద్ద లింగాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కరివేద రవీందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి నారాయణరెడ్డి,కోశాధికారి కేతిరెడ్డి వెంకటరెడ్డి,జాయింట్ సెక్రెటరీ కరివేద రమణారెడ్డి,మాజీ జాయింట్ సెక్రెటరీ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, కరివేద రామచంద్రారెడ్డి, బాల్ రెడ్డి లు పాల్గొని సంతాపం ప్రకటించారు.

# భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు..

**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**-భూ భారతి చట్టం పై విస్తృత ప్రచారం**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ,బోయినపల్లి**




నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బోయినపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులు, ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఈ నెల 17 నుంచి ఈ నెల 29 వ తేదీ వరకు ప్రతి మండ లంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేస్తామని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చునిఅన్నారు.

సీసీఎల్ఏకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకు నేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంప కాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు.వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతా యని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పు ల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయ్, తహసిల్దార్ నారాయణ రెడ్డి,రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా అందుకు అంగీకరించారు. దీంతో సుప్రీం కోర్టు తదుపరి విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుముందు ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ ప్రతిపాదించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్-అఫీషియో సభ్యులను నియమించొచ్చని చెప్పింది. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది.ఇటీవలె పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 8 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

# ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సల్స్ అరెస్ట్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 22 మంది నక్సల్స్ అరెస్ట్ అయ్యారని గురువారం పోలీసులు వెల్లడించారు. టేకుమట్ల గ్రామం సమీపాన అడవుల్లోంచి తక్కువ క్యాడర్ నక్సల్స్ ఏడుగురు పట్టుబడ్డారని, మరో ఆరుగురు బెల్చార్ గ్రామ అడవుల్లో దొరికారని , ఇంకో తొమ్మిది మంది కందకర్క గ్రామం అడవిలో పట్టుబడ్డారని పోలీసులు వివరించారు. వీరి దగ్గర నుంచి టిఫిన్‌బాంబులు, జిలాటిన్ స్టిక్స్, డిటొనేటర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, బ్యాటరీలు, మావోయిస్టు కరపత్రాలు , ఇతర వస్తువులు స్వాధీనం అయ్యాయని చెప్పారు. అరెస్టయిన వీరంతా 19-45 ఏళ్ల లోపు వారే

# న్యాయవ్యవస్థ పనితీరులో తెలంగాణకు ద్వితీయ స్థానం..

**బలగం టీవీ, హైదరాబాద్**

దేశంలో న్యాయవ్యవస్థ పనితీరుపై ఇండియా జస్టిస్ విడుదల చేసిన రిపోర్ట్-2025 లో తెలంగాణా న్యాయస్థానాలకు ప్రశంసలు లభించాయి. నూటికి నూరు శాతం కేసులను పరిష్కరిస్తూ తెలంగాణ ద్వితీయస్థానం సాధించింది. వరుసగా మూడేళ్ల నుంచి 100శాతం కేసుల క్లియరెన్స్‌తో తెలంగాణలో న్యాయపాలన మెరుగ్గా ఉందని ఈ నివేదిక పేర్కొంది.

# తులం బంగారం ఎప్పుడిస్తారు..

**మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి.**

**బలగం టీవీ, నిజామాబాద్**



కళ్యాణ లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చెప్పిండని, ఇస్తానన్న తులం బంగారం ఏమైంది అని అడిగితే మంత్రి జూపల్లి సమక్షంలో పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల పైన లాఠీచార్జి చేశారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ రాజ్యం వస్తే తులం బంగారం ఇస్తామని చెప్పింది మీరు కాదా అని, ఇందిరమ్మ రాజ్యం వచ్చి 16 నెలలు గడుస్తుంది తులం బంగారం ఎప్పుడు ఇస్తారని, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ పెంచుతామని చెప్పింది మీరు కాదా.. పెన్షన్ ఎప్పుడు పెంచుతారని, రైతు భరోసా మార్చి 31 వరకు రైతుల ఖాతాలో పడతదని చెప్పారని ఇప్పటికి రైతు భరోసా పడలేదని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 21 వేల మంది రైతులకు అందలేదని, ఆ డబ్బులు ఎప్పుడు ఇస్తారని అడిగితే లాఠి ఛార్జ్ చేస్తారా అని అన్నారు. పోలీసుల లాఠీచార్జ్ కు భయపడే ప్రసక్తే లేదని, మంత్రి జూపల్లి సమక్షంలో సభ్యత ,సంస్కారంతో వ్యవహరించాం అయినా పోలీసులు మా కార్యకర్తలపై ఛార్జ్ చేశారని అన్నారు. అప్పుల సాకు చెప్పి మంత్రి జూపల్లి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కాంగ్రెస్ నాయకులు మోసం మాటలు చెప్పి ఇస్తానన్న హామీలను ఎగ్గొట్టాలని చూస్తున్నారని అన్నారు. మంత్రిని నిలదీసినందుకు తమ కార్యకర్తలపై లాఠీచార్జి చేశారని, తమ కార్యకర్తలకు దెబ్బలు తాకాయని పోలీసుల లాఠీచార్జ్ కు ఉడత బెదిరింపులకు ఎవ్వరు భయపడరని ఎంత మంది పోలీసులతో లాఠీచార్జ్ చేసిన తులం బంగారం అడగకమానమని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అందే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, చట్టాన్ని అధిక్రమించి ప్రవర్తిస్తున్నా పోలీసులపై వదిలే ప్రసక్తి లేదని అందరి పేర్లను రాసుకుంటున్నామని అన్నారు.

### భక్తులకు ఇబ్బంది కలగకుండా

# వేములవాడ ఆలయం పునః నిర్మాణం...

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**బలగం టీవీ, వేములవాడ**



ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు.గురువారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాత్రికేయులతో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం 76 కోట్ల , అన్నదాన సూత్రానికి 35 కోట్ల మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు.

అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రాబోయే నెలలో రొడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.

ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితరు ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జీలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు..

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



లాడ్జీలలో బస కోసం వచ్చే వారి భద్రత దృష్ట్యా లాడ్జి యజఎవనులు తప్పని సరిగా లాడ్జీలలో సీసీ కెమెరాల ఏర్పాటు తో పాటుగా లాడ్జీలలో బస కోసం వచ్చే వారి వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని, లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు. బుధవారం వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న50 లాడ్జీలలో 10 టీమ్ లు గా ఏర్పడిఆకస్మిక తనిఖీలు నిర్వహించి లాడ్జీలలో సీసీ కెమెరాలు లేని 04 లాడ్జీలకు తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని, అట్టి లాడ్జి యజమానులు నిర్ణిత సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని యెడల జరిమానా,కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండా తీసుకుని రికార్డుల నిర్వహణ ఉండాలని, లాడ్జీలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.



## ప్రభుత్వ విప్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్న విద్యార్థి

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని దుంపేటి లాస్య ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినా విద్యార్థిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన అభినందించి బహుమతిని ల్యాప్ టాప్, గోల్డ్ మెడల్,సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయ్ కుమార్ ,రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించాలి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 41.600 గ్రాములు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినారని, ఇప్పుడు ప్రభుత్వం ఐకెపి సెంటర్లకు అనుమతి ఇచ్చినారని అన్నారు. ఎప్పుడు వరి ధాన్యం ఒక బ్యాగ్ కు 42 కిలోలు తూకం వేస్తున్నారని, ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం అంటున్నారని అన్నారు. మరి పంట పండించే రైతు నుండి అరకిలో ధాన్యం తీసుకొని రైతులను బిచ్చగాళ్లను చేస్తామనుకుంటున్నారా అని, రైతులు వరి ధాన్యాన్ని 41.600 తూకం వేసే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్? ఆది శ్రీనివాస్, కలెక్టర్ తో మాట్లాడి రైతులకు అండగా ఉండాలని రైతు సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా పైలెట్ విలేజ్ గా ఎంపిక చేసిన మల్యాల గ్రామానికి 10 ఎకరాల భూమి ఉన్న పూర్తిస్థాయిలో రైతు భరోసావేసినారని, మరి చందుర్తి మండలం లో పలు గ్రామాలకు నాలుగు ఎకరాల వరకే రైతు భరోసా వచ్చిందని, పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించాలని ప్రభుత్వాన్ని మండల రైతు సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేస్తున్నాం డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

రైతు భరోసా పూర్తికాలే, బ్యాంకు రుణమాఫీ పూర్తిగా లే వరి కోతలు ప్రారంభమైనవి 15 రోజులు పూర్తి అవుతాయని, మరి ఈ పంటకే రైతుబంధు రాలే వచ్చే నెలలో రోహిణి కార్తీ పొలాలు సాగు చేస్తారని, వెంటనే రైతు భరోసా పూర్తి చేయాలని విజ్ఞప్తి అని అన్నారు. ఓల్టేజీ సమస్య దృష్టిలో పెట్టుకొని లింగంపేట, ఏనుగంటి నరసింగాపురం మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేయించిన స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్? ఆది శ్రీనివాస్ కి మండల రైతు సంక్షేమ సంఘం తరపున ధన్యవాదములని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్-బీఆర్ఎస్‌ల మధ్య ఫ్లెక్సీ రగడ..

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉద్రిక్తత**

**బలగం టీవీ,గంభీరావుపేట:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో రాజకీయ రగడ జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏఎంసీ చైర్మన్ విజయ, తాసిల్దార్ మారుతీ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడానికి రాగా, అప్పటికే కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకి చేరుకొని ఫ్లెక్సీలో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో ఎందుకు పెట్టలేదని,ఫోటో పెట్టకపోవడం పై కాంగ్రెస్ నాయకుల ను, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల పై బీ ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు.అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బీ ఆర్ఎస్ నాయకులు చింపి వేయడంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయ కుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీంతో అక్కడే ఆగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు తోసుకోవడంతో ఒకసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడికి చేరుకున్న ఎస్సై ప్రేమ్ నందం బీఆర్ఎస్ నాయకులు లింగం యాదవ్, వెంకట్ యాదవ్ ను అదుపులోని తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఇద్దరు పిల్లలను కొడవలితో నరికి.. తల్లి ఆత్మహత్య

**బలగం టీవీ, హైదరాబాద్**

తన ఇద్దరు కొడుకులను దారుణంగా నరికి చంపింది ఓ కసాయి తల్లి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లాలో జీడిమెట్లచోటుచేసుకుంది. జీడిమెట్లలో నివసిస్తున్న ఓ మహిళ.. ఏడు సంవత్సరాల లోపు వయసున్న తన ఇద్దరు కుమారులను కొడవలితో దారుణంగా నరికి చంపింది. అనంతరం భవనం పైనుంచి దూకి తల్లి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.



## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది..

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**బలగం టీవీ, గంభీరావుపేట:**

రాష్ట్రంలో రౌడీ, రాక్షస పాలన నడుస్తుందని, ప్రజా పాలన అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి విద్యార్థులు రైతులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. గంభీరావుపేట మండలకేంద్రం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కేటీఆర్ ఫోటో లేకపోవడంతో బీ ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి ఒకరిని ఒకరు తోసిపుచ్చుకోవడంతో పోలీసులు బీ ఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. బీఆర్ఎస్ నాయకులను పోలీస్ స్టేషన్ కి తరలించిన విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నుండి గ్రామస్థాయి లీడర్ వరకు రౌడీలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిదిద్దిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ అని, అటువంటి ఎమ్మెల్యే ఫోటోను ఫ్లెక్సీలో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. అప్రోల్ పార్క్ నిర్మాణానికి కేటీఆర్ ఎంతో కృషి చేశారని, వాటి ప్రారంభోత్సవానికి కూడా ప్రోటోకాల్ ప్రకారం కేటీఆర్ ఫోటో ఫ్లెక్సీ లో వేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల్లాగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ అధికారికా కాకుండా కాంగ్రెస్ కార్యకర్తగా పాలన వ్యవహారాలు చేస్తున్నాడని అన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించినందుకు ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు, బీ ఆర్ ఎస్ నాయకుల పై దాడి చేయడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఉద్యమ చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, కాంగ్రెస్ నాయకుల పద్ధతి ఇలాగే ఉంటే తప్పకుండా ప్రతిఘటన ఉంటుందని అన్నారు.

# హైదరాబాద్‌కు మరో ఓటమి

- 4 వికెట్ల తేడాతో గెలిచిన ముంబయి ఇండియన్స్
- తేలిపోయిన సన్ రైజర్స్ బౌలింగ్



**బలగం టీవీ, హైదరాబాద్**

ఐపీఎల్ 18లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో ఓటమి చవిచూసింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్, ముంబయి బౌలర్ల ధాటికి 162 పరుగులకే పరిమితం అయింది. అభిషేక్ శర్మ (28 బంతుల్లో 40బీ 7 ఫోర్లు), ట్రావిస్ హెడ్ (29 బంతుల్లో 28 పరుగులుబీ 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఇషాన్ కిషన్ (3 బంతుల్లో 2 పరుగులు) నిరాశపరిచాడు. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (21 బంతుల్లో 1 ఫోర్ సాయంతో 19 పరుగులు)



మళ్లీ బ్యాటింగ్ లో విఫలమయ్యాడు. ఫీల్డింగ్ లో మాత్రం ఆకట్టుకున్నాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 37 రన్స్) దూకుడుగా ఆడి స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత వచ్చిన అనికేత్ వర్మ (8 బంతుల్లో 18), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (8) కూడా కాసేపు దూకుడుగా ఆడి నాటౌట్ గా నిలిచారు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, ట్రెండ్ బౌల్ట్, బుమ్రా, హార్దిక్ పాండ్య తలో వికెట్ తీశారు. దీంతో సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది.

163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్.. 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రియాన్ రికల్టన్ (23 బంతుల్లో 31 పరుగులుబీ 5 ఫోర్లు ), రోహిత్ శర్మ (16 బంతుల్లో 26బీ 3 సిక్సులు), విల్ జాక్స్ (26 బంతుల్లో 36బీ 3 ఫోర్లు, 2 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (15 బంతుల్లో 26 పరుగులుబీ 2 ఫోర్లు, 2 సిక్సులు) బాగా ఆడారు. చివర్లో వచ్చిన హార్దిక్ పాండ్య 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 21 పరుగులు చేశాడు. తిలక్ 21 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 3 వికెట్లు తీయగా.. ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ 1 వికెట్ తీశారు.



## భారత జట్టు అసిస్టెంట్ కోచ్‌పై వేటు..!

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆ స్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో టీమిండియా 1-3 తేడాతో ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైందని సమాచారం. ఇందులో భాగంగా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌ను తప్పిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అలాగే ఫీల్డింగ్ కోచ్ దిలీప్, ట్రైనర్ సోహమ్ దేశాయ్ ఇద్దరినీ ఇప్పటికే వారి బాధ్యతల నుంచి తప్పించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు బీసీసీఐ అధికారికంగా స్పందించలేదు. ఎనిమిది నెలల కిందట గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో అభిషేక్ నాయర్‌ను అసిస్టెంట్ కోచ్‌గా బీసీసీఐ నియమించింది. అభిషేక్, దిలీప్ స్థానంలో ఇంకా ఎవరినీ నియమించకపోవడంతో అసిస్టెంట్ కోచ్ గా ఉన్న ర్యాన్ టెన్ డెస్కాట్ ఇప్పుడు వారి బాధ్యతలను నిర్వర్తించే అవకాశం ఉంది. సోహమ్ స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన అడ్రియన్ లె రౌక్స్ ను తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

## ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు భారీ జరిమానా

**బలగం టీవీ, హైదరాబాద్**



రాజస్థాన్ రాయల్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బుధవారం సూపర్ ఓవర్‌లో ఓడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ తర్వాత బీసీసీఐ ఢిల్లీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై భారీ జరిమానా విధించింది. మ్యాచ్ జరుగుతున్న టైంలో అంపైర్‌తో ఆయన వాదించారు, ఆ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో చర్యలు తీసుకున్న బీసీసీఐ మునాఫ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరినామా విధించింది. ఐపీఎల్ విడుదల చేసిన ప్రకటనలో," బుధవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నియమాలను ఉల్లంఘించిన ఁదుకు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అతనికి ఒక డిమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ఆట స్ఫూర్తికి వ్యతిరేకంగా మునాఫ్ పటేల్ ఆర్టికల్ 2.20 కింద లెవెల్ 1 నేరం చేసినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రెఫరీ శిక్షను అతను అంగీకరించాడు. నియమాల లెవెల్ 1 ఉల్లంఘనకు, మ్యాచ్ రెఫరీ తీర్పే ఫైనల్."

వీడియోలో మునాఫ్ పటేల్ నాలుగో అంపైర్‌తో ఏదో విషయం గురించి అసంతృప్తిగా ఉన్నట్లు, బిగ్గరగా వాదించినట్లు కనిపిస్తోంది. మునాఫ్ బౌండరీ లైన్‌లో కూర్చొని ఉన్నాడు, ఢిల్లీ ఆటగాళ్ళు కొందరు డ్రింక్ బాటిల్స్‌తో నిలబడి ఉన్నారు. డ్రింక్స్‌తో ఆటగాళ్లను గ్రౌండ్‌లోకి అనుమతి ఇవ్వకపోవడంపై మునాఫ్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. వాళ్ల ద్వారా కీలకమైన సందేశాన్ని మైదానంలో ఉన్న కెప్టెన్‌కు చేరవేయాలనుకున్నాడు కానీ అది వీలుపడలేదు.

## కేరళ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్

**బలగం టీవీ, హైదరాబాద్**



కేరళ సినీ నటులు ప్రతిష్టాత్మకంగా భావించే కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ 54వ వేడుకలు కేరళలోని తిరువనంతపురంలో ఘనంగా జరుగగా.. ఈ వేడుకలలో ఉత్తమ నటుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ కేరళ సీఎం పినరయి విజయన్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. 'ఆడు జీవితం (ది గోట్‌లైఫ్)' చిత్రానికి గాను ఈ అవార్డును అందుకున్నాడు పృథ్వీరాజ్. ఉత్తమ నటిగా సినీయర్ నటి ఊర్వశితో పాటు నటి బీనా ఆర్ చంద్రన్ అవార్డును అందుకోగా.. ఉత్తమ చిత్రంగా మమ్ముట్టి నటించిన కాథల్ ది కోర్ చిత్రం అవార్డును అందుకుంది. మరోవైపు ది గోట్‌లైఫ్ చిత్రం ఏకంగా 9 అవార్డులు గెలుచుకుంది.

ఉత్తమ నటుడు: పృథ్వీరాజ్ సుకుమారన్ (ఆడు జీవితం)
ఉత్తమ నటి : ఊర్వశి
ఉత్తమ చిత్రం : కాథల్: దికోర్
ఉత్తమ దర్శకుడు : బ్లెస్సీ (ఆడు జీవితం)
ఉత్తమ సహాయనటుడు : విజయ రాఘవన్
ఉత్తమ పరిచయ దర్శకుడు : ఫాజిల్ రసక్
ఉత్తమ వినోద చిత్రం : ఆడు జీవితం ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ : ఫెమినా జబ్బర్
ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ : రంజిత్ అంబాడి (ఆడు జీవితం)
ఉత్తమ కలరిస్ట్ : ఆడు జీవితం



## నటి అభినయ వివాహం

**బలగం టీవీ, హైదరాబాద్**

నటి అభినయ తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్ (సన్నీ వర్మ)తో బుధవారం రాత్రి వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వారి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అభినయ, కార్తీక్ చిన్ననాటి స్నేహితులు. వారి స్నేహం కాలక్రమేణా ప్రేమగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న ఈ జంట, పెద్దల సమ్మతితో వివాహం చేసుకున్నారు. 2008లో రవితేజ హీరోగా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'నేనింతే' సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టారు అభినయ. ప్రస్తుతం ఆమె తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటిస్తున్న 'ముక్తి అమ్మన్' చిత్రయిజూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.

## ఓటీటీలోనూ 'కోర్ట్' దూకుడు

**బలగం టీవీ, హైదరాబాద్**




నటుడు నాని సమర్పణలో, 'వాల్ పోస్టర్' సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన 'కోర్ట్' చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌ను తెచ్చుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోనూ దూకుడు చూపిస్తోంది. ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది.

## మే 18న యమదొంగ రీరిలీజ్

**బలగం టీవీ, హైదరాబాద్**




కొద్ది రోజులలో ఎన్టీఆర్ బర్త్ డే రానుండగా ఎన్టీఆర్-రాజమౌళి కాంబోలో వచ్చిన యమదొంగ చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నారు. 2007లో విడుదలైన సోషియో ఫాంటసీ చిత్రంలో మోహన్ బాబు, ఆలీ, మమతా మోహన్ దాస్, ప్రియమణి, నవనీత్ కౌర్, మాస్టర్ శ్రీ సింహా నటించారు. ఎన్టీఆర్ బర్త్ డే మే 20న కాగా ఈ సందర్భంగా 'యమదొంగ' సినిమాను మే 18వ తేదీన రీరిలీజ్ చేస్తున్నారు.. ఆ రోజుతో పాటు 19, 20వ తేదీలలో కూడా ఈ చిత్రం థియేటర్లలో సందడి చేస్తుంది. ఈ విషయాన్ని మైత్రీమూవీస్ నిర్మాణ సంస్థ తెలియజేసింది. మైత్రీ అధినేత చెర్రి, ఊర్మిళ నిర్మాతలుకాగా, రమా రాజమౌళి సమర్పణలో ఈ చిత్రం రూపొందింది. భవిష్యత్తులో ఈ చిత్రాన్ని మళ్లీ విడుదల చేయడానికి అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా 'యమదొంగ' సినిమా ప్రింట్ 8కేలో రీస్టోర్ చేశారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు 4కేలో స్పెషల్ షోస్ వేయడానికి రెడీ అయ్యారు. ఏపీ, తెలంగాణ ఈ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికాలోనూ ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో ఈ సినిమా మళ్లీ విడుదల కానుంది.

## మరో ముగ్గురు చిన్నారుల ఆపరేషన్‌కు మహేశ్ బాబు సాయం..

**బలగం టీవీ, హైదరాబాద్**







గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు హీరో మహేశ్ బాబు ఉచితంగా ఆపరేషన్స్ చేయిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా మరో ముగ్గురు పిల్లలకు శస్త్రచికిత్స చేయించినట్లు ఎంబీ ఫౌండేషన్ ట్వీట్ చేసింది. వరలక్ష్మి (2 నెలలు), పూజ్యశ్రీ ఫనీక్ష (8 నెలలు), పండూరి ఇముగ్ధ శ్రీ (5 నెలలు)లకు హార్ట్ ఆపరేషన్లు చేసి కాపాడినట్లు పేర్కొన్నారు. కాగా, మహేశ్ బాబు ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 4,500కి పైగా సర్జరీలు జరగడం విశేషం.

